W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

18-4-2026

వరంగల్






## ప్రమాదంలో ప్రజాస్వామ్యం

బీజేపీ పాలనలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం ఉందని, స్వతంత్ర భారతవనిలో దళితుల పై ఆకృత్యాలు ఆగడం లేదని ఎఐడిఆర్ఎం జాతీయ అధ్యక్షులు ఎ. రామ్మూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి వి ఎస్ నిర్మల్ అన్నారు. శుక్రవారం వరంగల్ నగరంలో దళిత హక్కుల పోరాట సమితి (డి.హెచ్.పి.ఎస్) రెండవ రాష్ట్ర మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.

03

## నో హెల్మెట్... నో పెట్రోల్‌ను అమలు చేయాలి

ప్రజాపాలన--ప్రగతి కార్యాచరణలో భాగంగా జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పెట్రోల్ బంక్ యజమానులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.



02

## సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసే ప్రయత్నాలు విఫలం

దేశ సమాఖ్య స్ఫూర్తిని ప్రభావితం చేసేలా హడావిడిగా తీసుకువచ్చిన రాజ్యాంగ సవరణ ప్రతిపాదన చివరికి వెనక్కి తగ్గడం ప్రజాస్వామ్య విజయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ వంటి అంశాలను ముందుకు తెచ్చి రాష్ట్రాల మధ్య అగాధం సృష్టించే ప్రయత్నం చేసిన అధికార కూటమికి కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి సమర్థవంతంగా సమాధానం ఇచ్చిందని ఎంపీ తెలిపారు.




02

## తెలంగాణ రాష్ట్రాన్ని పాకిస్తాన్‌తో పోల్చడం

# అత్యంత దుర్మార్గం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలు, ఎంపీ వ్యాఖ్యల పై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను అవమానించే విధంగా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్రాన్ని పాకిస్తాన్ తో పోల్చడం అత్యంత దుర్మార్గమని నాయిని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై తక్షణమే బీజేపీ మంత్రులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో జరిగే పరిణామాలకు వారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుం దని హెచ్చరిం చారు. దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ వివక్ష చూపు తోందని, ఇది ఒక కుట్రగా ప్రజలకు ఇప్పుడు బహిర్గ తమవుతోందని ఆయన విమర్శించారు.

మహా వరంగల్ బ్యూరో

04

FOLLOW: @ANNTELUGU
18-4-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

# నో హెల్మెట్... నో పెట్రోల్‌ను అమలు చేయాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**మహా వరంగల్ బ్యూరో:** ప్రజాపాలన--ప్రగతి కార్యాచరణలో భాగంగా జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పెట్రోల్ బంక్ యజమానులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయడానికి "నో హెల్మెట్... నో పెట్రోల్" అనే విధానాన్ని కఠినంగా అమలు చేయాలని పెట్రోల్ బంక్ యజమాన్యాన్ని ఆదేశించారు. పెట్రోల్ బంకులకు వచ్చే వాహనదారులకు హెల్మెట్ అవసరంపై అవగాహన కల్పించాలని, నియమాలు పాటించే వారిని ప్రోత్సహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు సహకరించాలని, ప్రజల్లో భద్రతపై చైతన్యం పెంచడంలో పెట్రోల్ బంక్ యజమానులు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ పేర్కొన్నారు. శనివారం తో అరైవ్ అలైవ్ కార్యక్రమం చివరి రోజున పెట్రోల్ బంకు కు హెల్మెట్ ధరించి సీట్ బెల్ట్ ధరించి వచ్చే వాహనదారులకు గులాబీ పువ్వులను బహుకరించి సురక్షితమైన ప్రయాణం చేయాలని సూచించాలని అలాగే వాహనదారులకు అవగాహన కల్పించే ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కిష్టయ్య, పెట్రోల్ బంక్ యజమానులు పాల్గొన్నారు.

# సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసే ప్రయత్నాలు విఫలం

**మహా వరంగల్ బ్యూరో:** దేశ సమాఖ్య స్ఫూర్తిని ప్రభావితం చేసేలా హడావిడిగా తీసుకువచ్చిన రాజ్యాంగ సవరణ ప్రతిపాదన చివరికి వెనక్కి తగ్గడం ప్రజాస్వామ్య విజయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ వంటి అంశాలను ముందుకు తెచ్చి రాష్ట్రాల మధ్య అగాధం సృష్టించే ప్రయత్నం చేసిన అధికార కూటమికి కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి సమర్థవంతంగా సమాధానం ఇచ్చిందని ఎంపీ తెలిపారు. ప్రాంతీయ సమతౌల్యాన్ని దెబ్బతీసే విధంగా తీసుకువచ్చిన ప్రతిపాదనలపై ప్రతిపక్షం ఏకతాటిపై నిలబడి ప్రజాస్వామ్య విలువలను కాపాడిందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు.





# చిన్నారుల భవిష్యత్తే రాష్ట్ర అభివృద్ధికి పునాది

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లాలోని శంభుని పేట, గుంటూరుపల్లి ప్రాంతాల్లోని అంగన్వాడి కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి అక్కడ అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గుంటూరుపల్లి అంగన్వాడి భవన నిర్మాణాన్ని తుది మెరుగుల తో త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని, అలాగే కాంపౌండ్ గోడ నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేసి పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శంభునిపేట అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించి చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, పోషణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక వసతులు, శుభ్రత, హాజరు నమోదులను కూడా పరిశీలించి, అవసరమైన మెరుగుదల చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బాల్యవివాహాల నియంత్రణలో మహిళలు ముందుండి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఆడపిల్ల డిగ్రీ వరకు తప్పనిసరిగా చదువుకోవాలని, విద్య ద్వారా వారి ఆలోచనా శక్తి పెరిగి భవిష్యత్తును మెరుగ్గా నిర్మించుకునే సామర్థ్యం ఏర్పడుతుందని తెలిపారు. ఈ అంశంపై అంగన్వాడి కార్యకర్తలు గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, సంబంధిత శాఖల అధికారులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.





# బీజేపీ పాలనలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం

- స్వతంత్ర భారత వని లో దళితుల పై ఆగని అకృత్యాలు
- ఎఐడిఆర్ఎం జాతీయ అధ్యక్షులు ఎ రామ్మూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి వి ఎస్ నిర్మల్
- వరంగల్ లో ప్రారంభమైన డి.హెచ్.పి.ఎస్ రెండవ రాష్ట్ర మహాసభలు







**మహా వరంగల్ బ్యూరో:** బీజేపీ పాలనలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం ఉందని, స్వతంత్ర భారతవనిలో దళితుల పై ఆకృత్యాలు ఆగడం లేదని ఎఐడిఆర్ఎం జాతీయ అధ్యక్షులు ఎ. రామ్మూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి వి ఎస్ నిర్మల్ అన్నారు. శుక్రవారం వరంగల్ నగరంలో దళిత హక్కుల పోరాట సమితి (డి.హెచ్.పి.ఎస్) రెండవ రాష్ట్ర మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభ బహిరంగ సభ సందర్భంగా వరంగల్ ఇస్లామీయా గ్రౌండ్ నుండి పోచమ్మ మైదాన్ జంక్షన్ సమీపంలోని అబ్బూస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బందేల నర్సయ్య హాల్ లో రాష్ట్ర అధ్యక్షుడు ఏసు రత్నం అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ ముఖ్య అతిథులుగా ఎఐడిఆర్ఎం జాతీయ అధ్యక్షులు ఎ. రామ్మూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి వి ఎస్ నిర్మల్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాలనరసింహ లు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎఐడిఆర్ఎం జాతీయ అధ్యక్షులు ఎ. రామ్మూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి వి ఎస్ నిర్మల్ మాట్లాడుతూ 76 సంవత్సరాల స్వతంత్ర పరిపాలనలో నేటికీ దళితులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి, కుల నిర్మూలన కాగితాలకు పరిమితమైనదని అన్నారు. భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రూపుదిద్దుకుందని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, రాజ్యాంగ పునాదులుగా ప్రతిపాదించారని అయితే ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో రాజ్యాంగ సంస్థలు బలహీనపరచబడుతున్నాయనే ఆందోళనలు పెరుగుతున్నాయన్నారు. దళిత, బలహీనవర్గాల హక్కుల కొరకు అభివృద్ధికి రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లు గత కొన్ని సంవత్సరాలుగా పాలకులు అనుసరిస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలు, ప్రైవేటీకరణ విధానాల వలన రోజురోజుకు ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులపై దాడులు, కులవివక్ష, భూమి సమస్యలు, విద్యా హక్కుల వంటి ఘటనలు రాజ్యాంగ ఆత్మకు విరుద్ధంగా జరుగుతున్నాయని, రాజ్యాంగ పరిరక్షణ కేవలం న్యాయపరమైన అంశం కాదని, అది సామాజిక ఉద్యమం, దళితులపై జరిగే ప్రతి అన్యాయానికి వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడటమే, దళితుల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా దళిత హక్కుల పోరాట సమితి (డి.హెచ్.పి.ఎస్) ప్రధాన లక్ష్యమని అన్నారు. అదేవిధంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాలనరసింహ లు మాట్లాడుతూ సామాజిక న్యాయం అంటే వనరుల సమాన పంపిణీ, విద్య, ఉపాధిలో సమాన భాగస్వామ్యం, గౌరవప్రద జీవన హక్కు అని,ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో దళితులపై అగ్రకుల పెత్తందారుల దౌర్జన్యాలు కొనసాగుతూనే ఉన్నాని, భూమి ఆక్రమణలు, సామాజిక బహిష్కరణలు, అఘాయిత్యాలు ాటుచేసుకుంటున్నాయని, ఈ పరిస్థితుల్లో సామాజిక న్యాయం సాధన కోసం బలమైన సంఘటిత ఉద్యమం అవసరం అన్నారు.దళిత బడ్జెట్ కేటాయింపులు పూర్తి స్థాయిలో ఖర్చు కావడం లేదు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం ఆపాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య తగ్గుతోందన్నారు. దాంతో రాజ్యాం గబద్ధ రిజర్వేషన్ హక్కులు క్రమంగా క్షీణిస్తున్నాయని, ఈ పరిస్థితిలో ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం అత్యవసరమని అన్నారు. పెద్ద కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు, విద్యా సంస్థల్లో సామాజిక న్యాయం సూత్రం అమలు కావాలని, దళిత యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి హామీ ప్రోత్సాహం వంటి అంశాల్లో ప్రభుత్వాలు స్పష్టమైన విధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ బహిరంగ సభలో డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ఎస్కే బాషుమియా, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, సిపిఐ రాష్ట్ర నాయకులు మేకల రవి, పంజాల రమేష్, తోట బిక్షపతి, డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్, జాతీయ సమితి సభ్యులు బోయిని అశోక్, సలిగంటి శ్రీనివాస్, టి.రామకృష్ణ, పి. లావణ్య, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఆరుట్ల రాజ్ కుమార్, కే. రాజ రత్నం, కే రత్నకుమారి, వై ఉషశ్రీ, బి.లక్ష్మీ జేరుపోతుల కుమారస్వామి, కే.వెంకటస్వామి, దేవి పోషన్న తదితరులు పాల్గొన్నారు.





# హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరంలోని దుర్గేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఈనెల 19వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహించ బోయే హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని హిందూ బంధువులందరూ ఐక్యత తో ఏకమై జయప్రదం చేయాలని జమదగ్ని హిందూ ధర్మ సమ్మేళన సమితి అధ్యక్షులు గందె గోవిందరాజులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం జమదగ్ని హిందూ ధర్మ సమ్మేళన సమితి నిర్వాహకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పోస్టర్ల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శఠ కోపాచార్యులు, విశిష్ట అతిథిగా గూడా నరసింహమూర్తి, ప్రధాన వక్తగా గద్దె రమేష్ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో హిందూ సమాజ బంధువులు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. హిందూ ధర్మ పరిరక్షణ, సంస్కృతి వికాసం, యువతలో భారతీయ విలువల పెంపు, సమాజ ఐక్యత వంటి ముఖ్య అంశాలపై ప్రముఖుల ప్రసంగాలు ఉండనున్నాయి. అదేవిధంగా , ఆధ్యాత్మిక సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించ బడనున్నాయి. ఈ సమ్మేళనం ద్వారా హిందూ సమాజంలో ఐక్యత, సేవాభావం, ధార్మిక చైతన్యం, సనాతన ధర్మం పెంపొందించడమే ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. అందువల్ల హిందూ బంధు వులందరూ కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కల్వ నాగరాజు, కోశాధికారి భగవాన్ దాస్, భూపతి ప్రవీణ్ గందె శ్రీనాథ్ కాసం మల్లికార్జున్ బజ్జూరి శ్యాంసుందర్ శ్రీకాంత్ నందకిషోర్ మల్లికార్జున్ కృష్ణమూర్తి, శ్రీధర్ పెద్ది, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రాన్ని పాకిస్తాన్‌తో పోల్చడం అత్యంత దుర్మార్గం



**మహా వరంగల్ బ్యూరో:** బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలు, ఎంపీ వ్యాఖ్యల పై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను అవమానించే విధంగా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్రాన్ని పాకిస్తాన్ తో పోల్చడం అత్యంత దుర్మార్గమని నాయిని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై తక్షణమే బీజేపీ మంత్రులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో జరిగే పరిణామాలకు వారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ వివక్ష చూపుతోందని, ఇది ఒక కుట్రగా ప్రజలకు ఇప్పుడు బహిర్గతమవు తోందని ఆయన విమర్శించారు. దేశంలో అభివృద్ధి పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ, కుల మతాల పేరుతో రాజకీయాలు చేయడం తప్ప కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే విధంగా పనిచేయడం లేదని ఆరోపించారు. అదేవిధంగా కేంద్రంలో ఉన్న బీజేపీ మంత్రులు, ముఖ్యంగా బండి సంజయ్ కుమార్, కిషన్ రెడ్డి వంటి నాయకులు తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం వారు గట్టిగా మాట్లాడాల్సిన బాధ్యతను విస్మరించారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మహిళలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఈ బిల్లుకు తమ మద్దతు ఉన్నప్పటికీ, దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలగకుండా కొన్ని సవరణలు చేయాలని మాత్రమే కోరుతున్నామని తెలిపారు.తెలంగాణ వంటి రాష్ట్రాలు చెల్లిస్తున్న పన్నుల్లో ఒక రూపాయి వెళితే కేవలం 25 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, మిగతా నిధులు ప్రధానంగా ఉత్తరాది మరియు బీజేపీ పాలిత రాష్ట్రాలకు మళ్లిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం మానుకుని సమానత్వంతో వ్యవహరించాలని నాయిని రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# తిలక్ బస్తి వాసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

## ప్రారంభించిన బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు









మహా వరంగల్ బ్యూరో:
వరంగల్ నగరంలోని తిలక్ బస్తి ప్రాంతంలో నేడు నిర్వహించబడనున్న హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం తిలక్ బస్తి వాసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ, సంప్రదాయాల కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. శనివారం జరగబోయే హిందూ ధర్మ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, తిలక్ బస్తి ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. హిందూ ధర్మ సమ్మేళనానికి ముందు జరిగిన ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో ఉత్సాహం నెలకొంది.